నీటి సంపులో పడి చిన్నారి మృతి

గూడూరు, నవంబర్1: చిన్నారి ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడి చనిపోయిన ఘటన మండలంలోని కలకత్తా తండాలో చోటచేసు కుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకా రం.. తండాకు చెందిన వాంకుడోత్ స్నేహ-సురేశ్ దంపతులకు బాబు వేద(2)తో పాటు నెలల చిన్నారి ఉంది. కాగా బుధవారం సురేశ్ పొలంలో మందువేయ డానికి వెళ్లగా, స్నేహ చిన్నారికి ఇంటి లోపల పాలు పట్టిస్తున్నది. ఈ క్రమంలో ఇంట్లో ఆడుకుంటున్న వేద ఇంటి ముందు ఉన్న సంపు లో పడ్డాడు. బాబు కనిపించకపోవడంతో తల్లి చు ట్టుపక్కలా వెతుకగా సంపు నీటిలో తేలియాడు తూ కనిపించాడు. వెంటనే తండా వాసుల సహా యంతో స్థానిక దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

చికిత్స పొందుతూ ఒకరు..

నర్సింహులపేట: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని పెద్ద నాగా రం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఏఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లి ఐలయ్య(38) అక్టోబర్ 25న పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబసభ్యులు ఖమ్మం ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధ వారం మృతి చెందాడు. మృతు డి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

డోర్నకల్, నవంబర్ 1: గూడ్స్ రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. జీఆర్పీ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 40-45 ఏళ్లు ఉన్న వ్యక్తి రాత్రి 11.30 గంటలకు గూడ్స్ రైలు కింద ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు కానీ, గుర్తింపు కార్డులు కానీ లభించలేదు. మృతదేహాన్ని జీఆర్పీ పోలీసులు, అన్నం సేవా సమితి బృందం ఖమ్మంలోని గవర్నమెంట్ దవాఖానకు తరలించారు. ఆ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712658600 నంబర్‌లో సంప్ర దించాలని జీఆర్పీ ఎస్సై కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన పాలకుర్తి పెద్దతండావాసులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బీఆర్ఎస్‌లో ముమ్మరంగా చేరికలు

- కార్యకర్తలందరికీ సముచిత స్థానం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం
- బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపు

తొర్రూరు, నవంబర్ 1: మండలంలోని కంతాయ పాలెం గ్రామానికి చెందిన 10 మంది కాంగ్రెస్ నాయ కులు బీఆర్ఎస్‌లో చేరారు. తొర్రూరు మున్సిపాలిటీ 5వ వార్డు దుబ్బతండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భూక్యా మోహన్, సీతారాం ఆధ్వర్యంలో 10 మంది గులాబీ కండువాలు వేసుకున్నారు. 6వ వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా దినేశ్ ఆధ్వర్యంలో 10 మంది, మహిళా లీడర్లు భూక్యా బన్నీ ఆధ్వర్యంలో 10 మంది భారత రాష్ట్ర సమితిలో చేరారు. వారికి రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం పని చేయాలని కోరారు. ఎన్నికల తర్వాత వారి గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.కార్యక్ర మంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తడి, పొడి విధానంతో కాలుష్య నివారణ

కోర్ కార్బన్ ఎక్స్ సొసైటీ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్‌రావు

తొర్రూరు, నవంబర్ 1 : తడి పొడి విధానంతో కాలుష్యాన్ని నివారించవచ్చని కోర్ కార్బన్ ఎక్స్ సొసై టీ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవ, కార్బన్ సంస్థల ఆధ్వర్యంలో రమేశ్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్‌రావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి నాటు వేసిన క్రమంలో 15 రోజులు తర్వాత నీటిని తడి పొడి విధానంలో అందించాలని సూచించారు. దీనివల్ల మీథేన్ వాయువులు తగ్గించడంతో వై పిలుక ముక్కకు గట్టిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కుమార్‌యాదవ్, హరిపిరాల, చీకటయపాలెం సర్పంచ్‌లు రావుల మమతా జగదీశ్వర్‌రెడ్డి, బూర్గుల సరోజన వెంకన్న, ఎంపీటీసీ వల్లపు గోపమ్మా మల్లయ్య, చేయూత సంస్థ ప్రతినిధులు శ్రీదేవి, భాస్క రాచారి, మహేశ్, నాగరాజు, మురళి, కార్తీక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కార్తీక్‌రావు

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

నెల్లికుదురు, నవంబర్ 1: మండలంలోని మదనతుర్తి గ్రామంలో బుధవారం విద్యుదా ఘాతంతో పాడి గేదె మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఏర్పుల వెంకన్న పాడి గేదె మేత మేసుకుంటు మొండి వాగు వద్దకు వెళ్లింది. అక్క వ్యవసాయ బావి మోటరు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. దీంతో రూ. 50 వేల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు.

5 లీటర్ల గుడుంబా స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 1: తెల్లబండ తండాలో 5 లీటర్ల గుడుం బాను డోర్నకల్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్సై ఝాన్సీ తెలిపిన వివరాలు ప్రకారం... తండాకు చెందిన బోడ హరిత గుడుంబా తయారీ చేసి విక్రయిస్తుండగా పట్టుబడింది. 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

కొత్తగూడ, నవంబర్ 1: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తెలంగాణకు శ్రీరా మరక్ష అని, బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షి తులై పార్టీలో చేరుతున్నారని రెడ్‌కో చైర్మన్ సతీశ్ రెడ్డి, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మ ణబోయిన వేణు, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ అన్నారు. కొత్తగూడ మండలంలోని వైఎస్సార్‌సీపీ మం డల అధ్యక్షుడు మూడిక సంతో ష్‌యాదవ్, గుండంపల్లి ఉపస ర్పంచ్ కట్టె నగేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలందర్ బుధ వారం ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ములుగులో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి

బాలాజీపేట సబ్ సెంటర్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఏన్క్యూఏస్ బృందం సభ్యులు

సబ్ సెంటర్లను సందర్శించిన ఎన్క్యూఏస్ బృందం

బయ్యారం, నవంబర్ 1: మండలంలోని బాలాజీపేట, జగ్గుతండా సబ్ సెంటర్లను బుధ వారం రాష్ట్ర నోడల్ పర్సన్ జేవీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఏన్క్యూఏస్ బృందం సభ్యులు సందర్శించారు. సబ్ సెంటర్ల పరిధిలోని మెట ర్నల్ చైల్డ్ హెల్త్ , యు విన్ యాప్, ఐహెచ్ఐపీ, ఈ సంజీవని, అసంక్రమిత వ్యాధులు, నేషనల్ ఇరాడికేషన్ ప్రోగ్రాం లెప్రసీ, నేషనల్ వెక్టార్ బాన్ కంట్రోల్ ప్రోగ్రాం, కుటుంబ సంక్షేమ కార్యక్ర మా లు, వ్యాధి నిరోధక టీకాలు, టీబీ ప్రోగ్రాం, అల్ నేషనల్ హెల్త్ ప్రోగ్రాంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవడం, బయో మెడికల్ వేస్టేజ్ ని సిస్టమాటిక్ పద్ధతిలో డిస్పోస్ చేయడం వంటి వా టి పనితీరుతో పాటు ప్రజలుకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందున్న బాలాజీపేట సబ్ సెంటర్‌ను ఏన్క్యూఏస్‌కు ఎంపిక చేస్తున్న ట్లు నోడల్ పర్సన్ జేవీ శ్రీనివాస్ రావు తెలిపా రు. ఆయన వెంట డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అంబరీశ్, వైద్యాధికారి సాగర్, వంశీకృష్ణ, కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, కేవీ రాజు, డీపీఎం రుక్ముద్దీన్ ఉన్నారు.

దాడి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

మహదేవపూర్, నవంబర్ 1 : మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆ ర్ఎ స్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన కాంగ్రెస్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజే శారు. అనంతరం మాట్లాడుతూ పచ్చటి తెలంగాణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ హింసా రాజకీయాలకు తెరలేపిం దన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏ సీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, మంథని డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ డైరెక్టర్ కలికోట దేవేందర్, ఎండీ అలీం ఖాన్, కారెం గుల బాపురావు, నెండ్యాల మనోహర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్హార్‌లో..

మల్హార్ : కాంగ్రెస్ హింసా రాజకీయాలపై చర్యలు తీసుకో వాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు బుధవారం బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కు తున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మల్క సూర్య ప్రకాష్ రావు, గోనె శ్రీనివాసరావు, వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి, బూడిద సదానందం, నారమల్ల నవీన్, తాండ్ర మల్లేశ్, బాలయ్య, సదానందం, చంద్రమౌలి, సంపత్, నరేశ్, బత్తుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, THADEPALLI NAVEEN KUMAR (OLD NAME) S/O THADEPALLI ADINARAYANA SHARMA R/O H.NO. 22-8-17, BALAJI NAGAR, DOCTORS COLONY-2, WARANGAL T.S. HERE BY DECLARE THAT I HAVE CHANGED MY NAME TO THADEPALLI NAVEEN KUMAR SHARMA (NEW NAME).
NTW-974

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

BUSINESS OFFER

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565